TELTEL/12233

# మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 64 శనివారం, డిసెంబర్ 28 2024, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

● పార్థివదేహం వద్ద మంత్రులతో కలిసి శ్రద్ధాంజలి



న్యూఢిల్లీ,డిసెంబర్ 27: మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు

వివరాలు 2లో





## మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

● ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
● ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
● కేబినెట్ భేటీలో ఘనంగా నివాళి
● వారంపాటు దేశంలో సంతాపదినాలు
● అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
● ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

/న్యూఢిల్లీ,డిసెంబర్ 27: భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల

వివరాలు 2లో

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

● తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం
● రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన
● మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు
● ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం
● కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం



హైదరాబాద్,డిసెంబర్27: మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం

వివరాలు 2లో



వివరాలు 2లో

## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

- 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్...



వివరాలు 2లో

## నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

● దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారు ● మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం
● సీడబ్ల్యూసీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం

/న్యూఢిల్లీ,డిసెంబర్ 27: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఆయన నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారని గుర్తు చేసుకు న్నారు. ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సభ్యులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు. శనివారం జరిగే మన్మోహన్‌సింగ్ అంతిమ సంస్కారాల నిర్వహణపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, తదితర నేతలంతా పాల్గొన్నారు. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగంలో మన్మోహన్ ఒక మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన కృషి దేశాన్ని మార్చివేసిందని తెలిపింది. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తుచేసుకున్నారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక సరళీ కరణకు రూపశిల్పి అని కొనియాడారు. అసమానమైన దూర దృష్టితో వరుస సంస్కరణలను ప్రారంభించారన్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు





కూడా తలుపులు తెరిచాయని స్మరణచేసుకున్నారు. నియంత్రణ సడలింపు, ప్రైవేటీకరణ మరియు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి విధానాల ద్వారా భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధికి పునాది వేశారని నేతలు నెమరువేసుకున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించిందని కొనియాడారు. ఇది ఆయన ప్రతిభ, దార్శనికతకు నిదర్శనం అని సీడబ్ల్యూసీపేర్కొంది. నిజమైనరాజనీతిజ్ఞుడుమన్మోహన్ సింగ్ అని పేర్కొంది.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
-హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్



వివరాలు 2లో





## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

వివరాలు 2లో

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

## అల్లు అర్జున్ బెయిల్ పిటీషన్ విచారణ

- సోమవారానికి వాయిదా వేసిన కోర్టు
- వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

/హైదరాబాద్,డిసెంబర్27: నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరపున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కి సలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

**- బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత**

/హైదరాబాద్, డిసెంబర్27: సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.

## మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్...



న్యూఢిల్లీ,డిసెంబర్ 27: భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన అత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారతదేశం ఆర్థికవేత్త, నిరాడంబరి ఒక గొప్ప మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ రూపురేఖలే మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని ఆయన సేవలను కొనియాడారు. దశాబ్ద పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, సమాచార హక్కు చట్టం ఇలా ఎన్నో సంస్కరణలు చేసి దేశ రూపురేఖలు మార్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. ప్రధానిగా ఉన్న సమయంలోనే 15వ లోకసభలో తాను పార్లమెంట్ సభ్యుడిని అని ఎన్నో సమావేశాల్లో ప్రధాని తో కలిసి పాల్గొన్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే సమయంలో నేతలందరినీ ఒక్కతోటి పైకి తీసుకురావడానికి సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ పట్ల తనకంటూ ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన మన్మోహన్ సింగ్ ఇకలేరు అనే వార్త తీవ్రంగా కలిసి వేస్తుందని, తెలంగాణ ప్రజల గుండెల్లో మన్మోహన్ సింగ్ చిరస్థాయిగా నిలుస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

- వారంపాటు రాజకీయ కార్యకలాపలకు దూరం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్27: మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భాం÷-రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గ్టటెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.



## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

- 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా



/హైదరాబాద్,డిసెంబర్27: ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



/హైదరాబాద్,డిసెంబర్27: కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎ÷-లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు.

# సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రజక జాతి ఆణిముత్యం



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట,** సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రజక జాతి ఆణిముత్యం తాను నమ్ముకున్న సిద్ధాంతాన్ని సిపిఐ జెండాను 15 సంవత్సరాలుగా మోస్తూ సామాన్య బడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల ప్రజలకు సేవ చేస్తూ ప్రతి సేవా కార్యక్రమాలు ముందుంటున్న ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడిగా ప్రయాణం కొనసాగించి ఈనాటికి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఎదిగి ఒదిగి ఉండే వ్యక్తి కామ్రేడ్ చిలకరాజు శ్రీనన్న 44 వసంతాలు ముగించుకుని 45 వసంతల్లోకి కడిగి పెడుతున్న సందర్భంగా ఆయనకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకున్న మన ప్రజాప్రతిని దినపత్రిక

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి నివాళులు అర్పించిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని ఈ సందర్భంగా మేయర్ శాంతి,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, తెలియజేశారు. వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపాడిన మహనీయుడు అని ఆర్థిక సంస్కరణతో పాటు అనేక చట్టాలను తీసుకువచ్చిన మహనీయుడు 2005లో గృహం చట్టం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం, 2006లో అటవీ హక్కుల చట్టం, 2007లో సీనియర్ సిటిజన్స్ తల్లిదండ్రుల సంక్షేమ చట్టం 2008లో ఆ సంఘటిత కార్మిక భద్రత చట్టం 2009లో పిల్లల ఉచిత విద్య నిర్బంధ విద్య ఇలా అనేక చట్టాలను తెచ్చిన మహనీయుడు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆర్థిక సంస్కర్త శ్రీ మన్మోహన్ సింగ్ గారు అకాల మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తపరుస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్స్, గొడుగు వేణు, కుతాడి సాయి ,ప్రేమను శ్రీనివాస్ , పానుగంటి బాబు ,మనోధర్ రెడ్డి , బల్లి శ్రీనివాస్, కృష్ణా గౌడ్ మెట్టు వెంకన్న . కో ఆప్షన్ శ్వేతా ముఖేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంజుల గజ్వేల్ శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హస్నాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అసాంఘిక కార్యకలాపాలు




**మనప్రజాప్రతినిధి//రాయికోడ్,** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామపంచాయతి కార్యాలయంలో అధికారపార్టీకి చెందిన నాయకులు రాత్రి హుర్స్ ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి సర్కార్ గందం నిర్వహించడంతో కార్యాలయంలో కొందరు అధికారపార్టీ నాయకులు మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఇంకొందరు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ప్రభుత్వం ప్రజాపాలన అని గొప్పలు చెబుతున్నప్పటికి స్థానిక అధికారపార్టీ నాయకులకు మాత్రం తమకేమీ పట్టనట్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్మికులపై దాబాయిస్తూ వారిని వెల్లగొట్టి కార్యాలయంలో మద్యం సేవించి అసంఘీక కార్యకలాపాలు కొనసాగించిన నాయకులపై పంచాయతీ కార్యదర్శి మరియు మండల అధికారులు కార్మికులను విచారించి నాయకులపై పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇస్తారా లేక నాయకులకు ఊడిగం కాస్తార అనే నిర్ణయన్నీ వేచి చూడాల్సిందే...

# ఘనంగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర నాగారం** మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు స్థానిక కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు బంధుమిత్రులు ముప్పు శ్రీనివాసరెడ్డి గారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలను నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# అంగన్వాడి టీచర్లకు ఆర్డర్ కాపీలు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 27 డిసెంబర్**

మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రజాభవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఇల్లంతకుంట మండలంలోని ఓబులాపూర్ కు చెందిన శ్వేత, కందికట్కూరు గ్రామానికి చెందిన నాగమణి, ఇల్లంతకుంట పట్టణానికి చెందిన వందనకు అంగన్వాడి టీచర్ గా ప్రమోషన్ ఆర్డర్ కాపీలు తీసుకున్నారు.వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నాడు ధరణి నేడు భూ భారతి

### అన్యాక్రాంతం భూమి భూ భారతి తెస్తుందా..?



**మన ప్రజాప్రతినిధి//డిసెంబర్ 27 నారాయణపేట జిల్లా ప్రతినిధి జి. శ్రీనివాస్ గౌడ్**

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మొదటిసారి అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్ ను తెచ్చి భూములకు రక్షణంగా డిజిటల్ సర్వేను నిర్వహించి ఎక్కడ భూ అన్యకాంతం జరగకుండా ఉంటుందని గత ప్రభుత్వం ధరణి తెచ్చిన విషయం తెలిసిందే కానీ ప్రభుత్వ భూమి అనేక్రాంతం ఆపలేక పోయారు. ఎంత నిజమో అందరికీ తెలిసిందే ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భూ సమస్యలు లేకుండా ధరణి పేరు మారుస్తామని ఇచ్చిన మాటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో మళ్లీ భూ భారతి తెచ్చారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి ద్వారా అన్యాక్రాంతం అయినా అసైన్డ్ భూములు భూ భారతిలోకి వస్తుందా..! ఇప్పటివరకు జరిగిన ప్రభుత్వ భూములు ఆక్రమించి అన్యాక్రాంతం చేసిన భూమిని మరియు అక్రమ పట్టాదారులను తొలగించి ప్రభుత్వని భూ భారతిలోకి తెస్తారా లేదా ఇలా అనేక ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. గత ప్రభుత్వ హాయంలో భూమి పోకుండా డిజిటల్ సర్వే నిర్వహించి పూర్తి వివరాలు ధరణిలో ఉంటాయి అన్నారు. కొందరు కొన్ని గ్రామాలలో ఒక ఇంచు ప్రభుత్వ భూమి లేకుండా కబ్జా చేసిన పేరు గత ప్రభుత్వానికి కింది స్థాయి లీడర్లు తెచ్చిపెట్టారని ఎంత నిజమో అందరికీ తెలిసిందే ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో భూ భారతి తెచ్చింది. ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉండి భూములను కాపాడాలని కోరుతున్నారు.

# అంబేద్కర్ బలహీనవర్గాల ఆశాజ్యోతి

### నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా :** బలహీన వర్గాల దేవుడు అంబేద్కర్అని రవి రాజ్ రాథోడ్ అన్నారు. శుక్రవారం కీసరలోని స్థానిక కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ సౌత్ ఆఫ్రికా నుంచి భారత దేశానికి వచ్చి ఇక్కడ జరుగుతున్న అసమానత్వం, పేదలకు అన్యాయం జరుగుతుందని తెలుసుకున్నారని, 1924లో ఏఐసిసి అధ్యక్షుడు అయ్యారన్నారు. 1947లో స్వాతంత్రం వచ్చిందన్నారు. అహింస పద్ధతిలో స్వతంత్రం తీసుకురావడంలో కీలక పాత్ర మహాత్మా గాంధీ పోషించారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పార్లమెంట్లో రాజ్యాంగం రచయిత అంబేద్కర్ను అవమానిస్తున్నారన్నారు. భారతరత్నకు గౌరవం ఇస్తున్నాం అన్నప్పుడు అమిత్ షా అటువంటి వాఖ్యలు ఎందుకు చేశారు. అంటరాని తనం నుంచి విముక్తి చేసేందుకు రిజర్వేషన్ ఇచ్చిన దేవుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ అంటే కొందరివాడు కాదు అందరివాడుఅంబేద్కర్ అంటే సమూల సాంఘిక ప్రక్షాళన వాది.అంబేద్కర్ అంటే ప్రతిఘటన యోధుడు.అంబేద్కర్ అంటే యధాతధ వాదాన్ని కూలదోసినా ఆలోచనకర్త.ఈ దేశ సామాజిక పరిస్థితులకు ఇంతవరకు ఎవరు కల్పించని, ఊహించని ఒక ఆలోచన దృక్పథాన్ని సృష్టించిన మహెూపాధ్యాయుడు అంబేద్కర్ భారతదేశ మౌలిక రాజకీయ నిర్మాణాన్ని చారిత్రక భౌతిక వాదంతో విశ్లేషించిన తత్వవేత్త అంబేద్కర్ అన్నీ కలిపి వెరసి సాంఘిక విప్లవకారుడు అంబేద్కర్ రాత మాత్రమే బతుకుదెరువుగా బతుకుతున్న బడుగు వర్గాల బాంధవుడు అంబేద్కర్ గారు.అలాంటి అంబేద్కర్ ను నిండు పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఈరోజుకి మీకు అంబేద్కర్ పై కోపాన్ని ,ద్వేషాన్నిచూపుతున్నారంటే మీరు ఎంతటి మనువాదులో ఈ దేశప్రజలుఇతరులుగమనిస్తున్నారని రవి రాజ రాథోడ్ అన్నారు. అంబేద్కర్ను అవమానిస్తే కేసులు పెట్టీ జైల్లో వేసేవారు. కానీ హెూం మంత్రి అమిత్ షా మీద చర్యలు తీసుకోవడం లేదన్నారు. అమిత్ షా ఇప్పటికైనా తప్పు చేశానని ఒప్పుకొని క్షమాపణలు అడగాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు



**మన ప్రజా ప్రతినిధి// మద్దూరు డిసెంబర్ 27** భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన సందర్భంగా మద్దూరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పాత బస్టాండ్ చౌరస్తాలో ఆర్థిక వేత మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోస్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది బీమప్ప మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రజల కోసం ప్రత్యేకంగా 2005 సంవత్సరంలో మహాత్మా గాంధీ 100 రోజుల ఉపాధి హామీ పథకం అలాగే సమాచార హక్కు చట్టం తీసుకువచ్చిన మహా ఆర్థికవేత అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లపు శివరాజు, జంగం బాబు,సుభాష్, వీరేష్ గౌడ్, రహీం, మల్లికార్జున్, చాంద్ పాషా, అశోక్ గౌడ్, గోపాల్ రెడ్డి, చంద్రప్ప, భీమప్ప, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ





**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా**

రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ఖమ్మం రూరల్, నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన హౌజింగ్ ఎండి ఖమ్మం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు.శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మోతి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను రాష్ట్ర హౌజింగ్ ఎండి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని తెలిపారు. ప్రతి రోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని ఎండి అధికారులకు తెలిపారు.ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని ఎండి అన్నారు.ఎండి తనిఖీల సందర్భంగా డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, ఎంపీడీఓ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల సొంత నిధులతో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త సహకారంతో170 మీటర్ల పైపులైన్ పనులను ప్రారంభించారు

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృదే లక్ష్యం డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్**

8వ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని డివిజన్ లో ఉన్న అన్ని కాలనీలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్తానని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లోని పాపయ్య నగర్ కాలనీ లో కాలనీవాసుల సొంత నిధులతో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా సహకారంతో 5 లక్షల యుజిడి నిధులతో 170 మీటర్ల డ్రైనేజీ పైపులైన్ పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ డివిజన్ లోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తానని ఆయన తెలిపారు.

# ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా**

ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్ లు పెండింగ్ కేసులు పరిశీలించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణాను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

# మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు




**మనప్రజాప్రతినిధి//నంగునూరు,** నంగునూరు మండల కేంద్రంలో ఆర్థిక సంస్కరణ సారధి, భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ గారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక స్వేచ్ఛకు చాణిక్యుడు. రెండుసార్లు దేశ ప్రధాని. మచ్చలేని రాజనీతజ్ఞుడు. దేశంగొప్ప నాయకుడిని కోల్పోయిందని భావోద్వేగంగా పేర్కొన్నారు. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మరణం దేశానికి తీరని లోటని, భారత దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేశారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని అన్నారు. మన్మోహన్ తెచ్చిన కీలక చట్టాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005, స్పెషల్ ఎకనామిక్ జోన్స్ (సెజ్) చట్టం 2005, సమాచార హక్కు చట్టం 2005, జాతీయ దర్యాప్తు సంస్థ చట్టం 2008, విద్య హక్కు చట్టం-2009, భూ సేకరణ చట్టం-2013 వంటి కీలకమైన చట్టాలు కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. సంస్కరణల పితామహుడుగా దేశంపై చెరగని ముద్ర వేశారని సాదుల పవన్ కుమార్ పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణల ఆద్యులలో ఒకరని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా, యూజీసీ ఛైర్మన్గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందనీ, మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్. బడే అశోక్. సదానందం. నీల. రాకేష్,శ్రీధర్, ప్రశాంత్, శివ, ప్రకాష్ సెట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా



**మనప్రజాప్రతినిధి//కొండపాక,** కొండపాక మండలం దుద్దెడా గ్రామానికి అడ్వకేట్ మరియు కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఆత్మీయ మిత్ర బృందం సమక్షంలో పుట్టినరోజు వేడుకలు సిద్దిపేటలో ఘనంగా జరిగాయి . సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు గారు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో ఉన్నత స్థితికి వెళ్లాలని అభినందనలు చెబుతూ అదేవిధంగా జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చి రెడ్డి గారు శుభాకాంక్షలు తెలుపుతూ న్యాయవాద వృత్తిలో సమాజానికి మంచి చేయాలని చెప్పుతూ ఈ కార్యక్రమంలో మిత్రులు పాల్గొనడం జరిగింది

## ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక వేత్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం -దేశానికే తీరని లోటు:ఎస్.ఐ.ఆర్ .జి.వై.ఎఫ్ నేత చీళ్ళ



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 27.** ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు చీళ్ల నాగేశ్వరరావు, పసల ఏడుకొండలు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యాపకుడిగా ఆర్బిఐ గవర్నర్ గా ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్ గా, 33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా ,10 సంవత్సరాలు భారత ప్రధానమంత్రిగా ప్రతి పనిలోనూ తనదైన శైలిని కొనసాగించిన వినూత్న నాయకుడని దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తో కలిసి ఆర్థిక సంస్కరణలను ముందుండి నడిపి దేశ ఆర్థిక వృద్ధిరేటును పెంచిన అపర రాజ నీతిజ్ఞుడు అని వారు కొనియాడారు. 2004లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజుల పని ఉపాధి హామీ పథకం ని ప్రవేశపెట్టి సమాచార హక్కు చట్టం రూపొందించి ప్రభుత్వ శాఖలలో అవినీతిని పౌరులు ప్రశ్నించే గొప్ప చట్టం రూపొందించి అత్యుత్తమ పాలకుడిగా ప్రజల మనసుల్లో నిలిచిన మన్మోహన్ సింగ్ ఎప్పటికీ చిరస్మరణీయుడు అని ఈ మేరకు ఈమెయిల్ ద్వారా ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ సందేశం పంపించారు...

## ఈనెల 30 న నల్లగొండలో జరగనున్న సిపిఐ శత వార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయండి సిపిఐ నాయుడు విజ్ఞప్తి



**పాలకవీడు (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక** )ఈనెల 30వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు నల్లగొండ ఎన్ .జి కాలేజీలో జరగనున్న సిపిఐ శత వార్షికోత్సవ బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం నాడు పాలక వీడు మండలం గుండె బోయిన గూడెంలో బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... భారత రాజకీయాలలో సిపిఐ ది మహోజ్వల పోరాట చరిత్ర అని, బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా మహత్తర పోరాటాలు నడిపిందని, సంస్థానాల విలీనంలో ప్రధాన పోరాట పాత్ర కమ్యూనిస్టు పార్టీది అని, భారతదేశంలో అతిపెద్దదైన నైజం సంస్థానం అత్యంత నికృష్ట పరిస్థితుల్లో ఉండేదని వెట్టి చాకిరి, తీవ్రమైన దోపిడీ, లక్షలాది ఎకరాల భూ కేంద్రీకరణ ప్రజలను తీవ్ర దరిద్రానికి గురిచేసిందని సిపిఐ నాయకత్వంలో మహత్తర తెలంగాణ రైతాంగపోరాటం జరిగిందని తద్వారా 10 లక్షల ఎకరాల భూములు పేద ప్రజలకు పంపిణీ చేసిన ఘన చరిత్ర సిపిఐది అని ఆయన అన్నారు. కార్మికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం 8 గంటల పని దినం కోసం న్యాయబద్ధమైన వేతనాల కోసం ఉద్యోగ భద్రత కోసం సామాజిక భద్రత కోసం పోరాడిందని ముఖ్యంగా ప్రజాసంఘాలు నిర్మించి వాటి ద్వారా ప్రజా సమస్యల మీద పోరాటాలు నడిపిందని ఆయన అన్నారు

ఈనెల 30వ తేదీన జరగనున్న బహిరంగ సభలో ప్రధానోపాధ్యాయులుగా సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు సుధాకర్ రెడ్డి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు డి రాజా సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మునుగోడు మాజీ శాసనసభ్యులు సిపిఐ జాతీయ సభ్యులు పల్లా వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలియజేశారు ఆయన వెంట పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య, శెట్టి సైదులు ఉన్నారు

## మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ మృతికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 27.** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ ప్రధాని అపర చాణక్యుడు, ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త స్వర్గీయ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలియజేశారు. ఆయన




చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారతదేశానికి ఆర్థిక మంత్రిగా ప్రధానమంత్రిగా రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా సేవలందించి గురువారం తుది శ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ,నీతి నిజాయితీకి నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఈ సందర్భంగా కొనియాడారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, నీరజా ప్రభాకర్ చౌదరి,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు ,వైస్ చైర్మన్ తోట సుజల రాణి,మహమ్మద్ కమల్ బాషా షేక్ జియావుల్ హక్ సయ్యద్ ఖలీల్ షేక్ ఇబ్రహీం అలీ మహేష్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,పార్థ సారథి విరివాడ నాగభూషణం మహమ్మద్ గఫార్ ఖాన్ షేక్ నాగుల్ మీరా షేక్ బాజీ, వార్డు కౌన్సిలర్ లు, తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు...

# రోజంతా పొట్టలో అసౌకర్యంగా ఉంటుందా.. అయితే ఈ చిట్కాలను పాటించండి..!



**హైదరాబాద్:**ప్రస్తుతం చాలా మంది జీర్ణ సమస్యల బారిన పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా బయటి ఫుడ్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల పొట్టలో అసౌకర్యం ఏర్పడుతోంది. ఫుడ్ పాయిజనింగ్ కూడా అవుతోంది. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతున్నాయి. అలాగే పలు ఇతర కారణాల వల్ల కూడా మనకు అనేక జీర్ణ సమస్యలు వస్తుంటాయి. ఒత్తిడి, ఆందోళన, కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, శీతల పానీయాలను ఎక్కువగా సేవించడం, మద్యం సేవించడం, పొగ తాగడం, మాంసం అధికంగా తినడం, ఆలస్యంగా భోజనం చేయడం, థైరాయిడ్ వంటి అనేక కారణాల వల్ల జీర్ణ సమస్యలు వస్తున్నాయి. అయితే ఉదయం ఈ అలవాట్లను పాటిస్తే దాంతో జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇక ఆ అలవాట్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.గోరు వెచ్చని నీరు..ఉదయం నిద్రలేచిన వెంటనే చాలా మంది టీ లేదా కాఫీ తాగుతారు. కానీ ఇవి పొట్టలో అసౌకర్యాన్ని పెంచి జీర్ణ సమస్యలను కలగజేస్తాయి. అయితే ఉదయం నిద్ర లేవగానే వీటికి బదులుగా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. ఇది అన్ని రకాల జీర్ణ సమస్యలను తొలగిస్తుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. ఉదయం నిద్ర లేచిన వెంటనే గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో జంక్ ఫుడ్‌ను, నూనె పదార్థాలను తీసుకోవడం మానేయాలి. ఇవి పొట్టలో అసౌకర్యాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలకు బదులుగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకోవాల్సి ఉంటుంది. ఇవి పొట్టను ఆరోగ్యంగా ఉంచుతాయి. ముఖ్యంగా ఓట్స్, తాజా పండ్లు, తృణ ధాన్యాలు, కూరగాయలను ఉదయం తినాలి. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. పొట్ట ఉబ్బరం పోతుంది. జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది.బ్రేక్ ఫాస్ట్..బ్రేక్‌ఫాస్ట్ చేసిన వెంటనే కూడా చాలా మంది టీ, కాఫీ సేవిస్తుంటారు. వీటి వల్ల గ్యాస్ ట్రబుల్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అందువల్ల బ్రేక్‌ఫాస్ట్ అనంతరం టీ, కాఫీలకు బదులుగా పండ్ల రసాలను చక్కెర లేకుండా అప్పటి కప్పుడు తయారు చేసి తాగాలి. ఇవి మన జీర్ణ వ్యవస్థను హాయిగా ఉంచుతాయి. పొట్టలో అసౌకర్యం, గ్యాస్ ఏర్పడకుండా చూస్తాయి. అలాగే భోజనం చేసిన ప్రతిసారి ఆహారంలో కచ్చితంగా పెరుగు లేదా మజ్జిగను తీసుకోవాలి. ఇవి మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. దీంతో జీర్ణ వ్యవస్థలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్, విరేచనాల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కనుక భోజనం చివర్లో పెరుగు లేదా మజ్జిగను తీసుకోవడం మరిచిపోకండి.

ఒత్తిడి, ఆందోళన..మనం రోజూ పనిఒత్తిడి లేదా వివిధ రకాల కారణాల వల్ల ఒత్తిడిని ఎదుర్కొంటూ ఉంటాం. అయితే ఒత్తిడి మరీ అధికంగా ఉంటే దాని ప్రభావం జీర్ణ వ్యవస్థపై పడుతుంది. దీంతో పొట్టలో అసౌకర్యం ఏర్పడి గ్యాస్ వస్తుంది. కనుక ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో పనిచేస్తాయి. రోజూ కాసేపు ప్రకృతిలో గడపడం వల్ల లేదా ఇష్టమైన సంగీతం వినడం, పుస్తకాలను చదవడం వల్ల కూడా ఒత్తిడి, ఆందోళనను దూరం చేసుకోవచ్చు. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. రోజూ తగినన్ని నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. నీళ్లు జీవక్రియలు సక్రమంగా జరిగేలా చూస్తాయి. దీంతో మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం రాకుండా నివారించవచ్చు. ఇలా పలు రకాల ఆరోగ్య సూత్రాలను పాటించడం వల్ల పొట్టలో అసౌకర్యం ఏర్పడకుండా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# అన్నా వర్సిటీ ఘటనను నిరసిస్తూ కొరడాతో కొట్టుకున్న అన్నామలై



**హైదరాబాద్:**అన్నా యూనివర్సిటీలో 19 ఏళ్ల విద్యార్థినిపై లైంగికదాడి ఘటనను తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై తీవ్రంగా ఖండించారు. ఆ ఘటనకు నిరసనగా ఆయన అంతకుముందే చేసిన వాగ్దానం ప్రకారం ఇవాళ కోయంబత్తూరులోని తన ఇంటి ముందు కొరడాతో ఆరు దెబ్బలు కొట్టుకున్నారు. అంతేగాక ఇవాళ్టి నుంచి 48 రోజులపాటు నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు.డీఎంకే పాలనలో రాష్ట్రంలో అడు గడుగునా అన్యాయమే జరుగుతున్నదని అన్నామలై ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయాలను నిరసిస్తూ తమను తాము కొరడాలతో కొట్టుకోవడం, తమను తాము శిక్షించుకోవడం అనేది తమిళనాడు సంస్కృతిలో భాగంగా ఉన్నదని ఆయన అన్నా రు. పూర్వకాలం నుంచి ఉన్న సంప్రదాయాన్నే తాను ఇప్ుడు పాటించానని చెప్పారు. తన నిరసన ఏ వ్యక్తికి వ్యతిరేకం కాదని చెప్పారు.రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగానే తాను నిరసన తెలియజేస్తున్నానని అన్నామలై వెల్లడించారు. అన్నా యూనివర్సిటీలో ఇటీవల జరిగిన ఘటన అలాంటి అన్యాయాల్లో ఒకటని చెప్పారు. డీఎంకే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సామాన్యులకు వ్యతిరేకంగా అన్యాయాలు జరుగుతూనే ఉన్నాయని అన్నామలై తెలిపారు. మహిళలు, పిల్లలు అన్యాయాలకు గురవుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో అవినీతి కూడా పెరిగిపోయిందని అన్నామలై విమర్శించారు. ఈ అన్యాయాలకు వ్యతిరేకంగానే తాను నిరసన తెలియజేస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో డీఎంకే ప్రభుత్వం గద్దెదిగే వరకు తాను కాళ్లకు చెప్పులు కూడా వేసుకోబోనని ఆయన శపథం చేశారు. అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు.. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్‌తో కలిసి దిగిన ఫొటోలను అన్నామలై గురు వారం మీడియాకు వెల్లడించారు.ఆ సందర్భంగానే ఆయన రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం కొరడాతో ఆరు దెబ్బలు కొట్టుకుంటానని, ఆ రోజు నుంచి 48 రోజులపాటు నిరాహార దీక్ష చేస్తానని, డీఎంకే అవినీతి పాలన ముగిసిపోయే వరకు తాను కాళ్లకు చెప్పులు వేసుకోబోనని అన్నామలై ప్ర కటించారు.

# జనవరి 7న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల :** తిరుమల వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 7 న మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. సాధారణంగా సంవత్సరంలో ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు పది రోజుల వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనాల సందర్భంగా జనవరి 7వ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని టీటీడీ ఆలయ అధికారులు వివరించారు. ఆనంద నిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేస్తారని వెల్లడించారు.ఈ సమయంలో స్వామివారి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి , శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారని తెలిపారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో ఒకరోజు ముందుగా 6వ తేదీన సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదన్నారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల వల్ల అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి కృష్ణతేజ గెస్ట్‌హౌజ్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వివరించారు . నిన్న స్వామివారిని 59,564మంది భక్తులు దర్శించుకోగా 24,905 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.18 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుద ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజా ప్రతినిధి న్యూస్ నాగార్జునసాగర్** డిసెంబర్ 27 మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని నాగార్జునసాగర్ ఓబీసీ అధ్యక్షులు జంగయ్య అన్నారు,శుక్రవారం నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య ఆధ్వర్యంలో పైలాన్ కాలనీ గాంధీ బజార్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివారణ అర్పించారు,ఈ సందర్భంగా పట్టణ నాయకులు జంగయ్య మాట్లాడుతూ

దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను ముందుగా గుర్తు చేసుకున్నారు,ఆర్థిక వేత్తగా,సంస్కరణల సారథిగా మన్మోహన్ ను దేశం మొత్తం గుర్తిస్తోందన్నారు.ఆర్బీఐ సహా ఎన్నో కీలక పదవుల్లో ఆయన సేవలు అందించారని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జయరాం,వేణు,సుమన్,వై ఎస్ ఎన్ రెడ్డి,రామ్మోహన్రావు,టి వెంకటేశ్వర్లు, చంద్రకాంత్,సలీం,మల్లకాంత్,ఏసు,రాజా, విగ్నేష్ మరియు వర్తక సంఘ సభ్యులు నాగరాజు,రఘునందన్,భువనగిరి లక్ష్మీనారాయణ తదితరులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి సంతాపం తెలియజేశారు.